

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

24 మే 2025 పేజీలు : 08

శనివారం


మానవత్వం కలిగిన

## ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఏడాది కాలంలో కోవూరు నియోజకవర్గానికి 11 సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చి పేదలను ఆదుకున్నారు.
- అనారోగ్య పీడితుల మానవత్వంతో స్పందిస్తున్న సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గానికి సీఎం సహాయనిధి ద్వారా చంద్రబాబు నాయుడు రెండు కోట్ల 35లక్షలు అందజేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో గల ఆమె నివాసంలో 17మందికి రూ. 19. 50లక్షలు

-మిగతా 2లో

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా..

# చంద్రబాబుకే ఉంది



- మనందరిదీ తెలుగుదేశం కుటుంబం
- మనందరిదీ ఒకటే కుటుంబం.. ఉమ్మడి కుటుంబం
- ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు
- కలసికట్టుగా ముందుకు సాగాలి
- నాయకులు, కార్యకర్తలకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటుంబం అని, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన నెల్లూరు పార్లమెంట్ మహానాడు సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు నాయకులు అభిమానులతో విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ కిటకిటలాడింది. పసుపు జెండా రెపరెపలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు, కార్యకర్తలతో మహానాడు ప్రాంగణం జాతరను తలపించింది. ముందుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మంత్రి పొంగూరు నారాయణ, మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచిన గొప్పవ్యక్తి ఎన్టీ రామారావు అని, ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్ట కాలంలో చాలా ఇబ్బందులు పడ్డారని, అలాంటి వారికి ఎంపీగా తప్పకుండా అండగా నిలబడతానన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త పాత నాయకుల

-మిగతా 2లో

## దివ్యాంగులకు అండగా ఎంపీ వేమిరెడ్డి

### నలుగురికి ట్రై సైకిళ్ల అందజేత



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వందలాదిమంది దివ్యాంగులను ఆదుకుంటున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరులోని ఆయన నివాసంలో నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందచేశారు. నడవలేక అవస్థలు పడే ప్రతి ఒక్క దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందచేయడం విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. కొడవలూరు మండలం యల్లాయపాలెంకు చెందిన చెంచయ్య, ముదివర్తికి చెందిన కోటయ్య, ఇందుకూరుపేట మండలం దేవిస్పేటకు చెందిన మనోహర్, అనుమసముద్రం మండలం సోమశిలకు చెందిన కామేశ్వరి నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు అందుకున్నారు. ట్రై సైకిళ్ళు అందుకున్న దివ్యాంగులు ఎంపి వేమిరెడ్డి దాతృత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.



మైనార్టీ లోన్లను..

● కమిషనర్ బాలకృష్ణ

## సద్వినియోగం చేసుకోండి



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీ వర్గాల సంక్షేమానికై అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలను తెలియజేశారు. ప్రభుత్వం

-మిగతా 2లో

## వైసీపీకి ఊహించని షాక్



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ ఏర్పడింది. రెండు రోజుల క్రితం వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కీలకంగా వ్యవహరించిన గౌస్ బాషా 48 గంటలు కాకముందే శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. దీంతో వైఎస్ఆర్

-మిగతా 2లో

అత్యాధునిక వసతులతో..

## వీఆర్ పాఠశాల

- మంత్రి నారాయణ చాలా గొప్ప పనిచేస్తున్నారు
- నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగం
- ప్లేగ్రౌండ్‌తో అద్భుతంగా తయారు చేస్తున్నారు
- వీఆర్ పాఠశాలను పరిశీలించిన మంత్రి, ఎంపీ



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

నెల్లూరులోని వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆహ్వానం మేరకు విపిఆర్ వి ఆర్ స్కూల్‌కి వచ్చారు. ఈ సందర్భంగా స్కూల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ ఏర్పాటుపై మంత్రి ఎంపీలకు అధికారులు వివరించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వీఆర్ హైస్కూల్ ఆధునికీకరణపై మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొనియాడారు. పేద పిల్లల కోసం

-మిగతా 2లో

# వైసీపీకి ఊహించని షాక్

- 48 గంటల్లో ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన గౌస్ బాషాలి
- 32వ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున మైనారిటీలు టిడిపిలో చేరికలు



(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నేతలు ఖంగు తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. 32వ డివిజన్ వెంగళ రావు నగర్ ఎంబీటీ కాలనీకి చెందిన ముస్లిం మైనార్టీ నేతలు గౌస్ బాషా ఆధ్వర్యంలో సుమారు వందమంది రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. గౌస్ భాషాతో తనకు మొదటి నుంచి అనుబంధం ఉందని కొద్దికాలం గ్యాప్ వచ్చిందన్నారు. తిరిగి గౌస్ బాషా తన సమక్షంలో పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. గౌస్ బాషాతోపాటు ఆయన మిత్ర బృందానికి తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ టిడిపి నాయకులు బెజవాడ మేఘనాథ్ సింగ్, హుస్సేన్ భాయ్, గౌస్ భాష, అక్మల్, అబూబకర్, రహీం, దస్తగిరి, అబ్దుల్ అజీమ్, హాసన్, గౌస్ ఉన్ని, హసీనా, జుబేదా, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ లోన్లను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ బాలకృష్ణ



(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తుందని, చిన్న తరహా యూనిట్ల ఏర్పాటుకు రూ.లక్ష నుంచి రూ.8లక్షల వరకూ సబ్సిడీపై రుణాలు పొందవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీపై రుణాలను అందిస్తుందని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, రవాణా, పరిశ్రమలు, సేవా, వ్యాపార రంగాలలో స్వయం ఉపాధి పథకాలకు రుణాలు అందిస్తుందని, ఈ పథకం ద్వారా మైనారిటీలు రూ.లక్ష నుంచి రూ.8లక్షల వరకు రుణం పొందవచ్చని తెలిపారు. రుణాలు పొందేందుకు లబ్ధిదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, చదువుకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను సమర్పించాలని తెలియజేశారు. దరఖాస్తు దారుడు మైనారిటీ వర్గానికి చెందిన ముస్లిం, క్రైస్తవులు, సిక్కు, బౌద్ధులు, జైనులు, పార్సీలు అయి ఉండి, దరఖాస్తుదారుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవాడు అయి ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారునికి వయస్సు పరిమితి 21 నుంచి 55 సంవత్సరాలు ఉండాలని, తల్లిదండ్రులు/ దరఖాస్తుదారుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో ఏడాదికి రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000 ఉండాలని కమిషనర్ తెలిపారు.

### చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఆధ్వర్యంలో..

# 25న ఉచిత మెగా వైద్య శిబిరం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని సరస్వతి నగర్ చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధినేత ఎస్వీ రమేష్ బాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ స్థాపించి 13 ఏళ్ళు పూర్తి చేసుకొని 14వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా చెన్నై హాస్పిటల్ పాలి క్లినిక్స్ ను ప్రారంభిస్తున్నామనన్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ పి.శ్రీధర్ రెడ్డి, కీళ్ళు ఎముకలు, నరాల చికిత్స వైద్య నిపుణులు నిఖిలా రెడ్డి పుట్టా, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ జి.ఇందిరా, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ పి.రవి, డాక్టర్ ఎన్.రాజ రాజేశ్వరి హాజరై ఉచిత సేవలు అందిస్తారన్నారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఉంటుందని అలాగే షుగరు, బీపి, ఈసిజి కన్సల్టేషన్ అన్ని ఉచితంగా చూస్తామన్నారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 89773 09990 లేదా 0861- 233 9990ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం కలిగిన

## ముఖ్యమంత్రి చంద్రబాబు



(మొదటి పేజీ తరువాయి)

విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు 170 మంది నిరుపేదలైన అనారోగ్య పీడితులను ఆదుకున్నామన్నారు. అనారోగ్య పీడితులను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమలో ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, కొడవలూరు టీడీపీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, విడలూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, బుచ్చి బుచ్చి రూరల్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, టిడిపి నాయకులు సురా శ్రీనివాసులురెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా సీఎంకే ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కలయికతో పార్టీ ముందుకు సాగాలన్నారు. ఒక్క క్షణం తీరిక లేకుండా కష్టపడి పని చేసే ప్రతి సీఎం చంద్రబాబు నాయుడు దని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ అటు కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తున్నారన్నారు. త్వరలోనే తల్లికి వందనం అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేయనున్నారని చెప్పారు. గుంటలరహిత రాష్ట్రగా తీర్చిదిద్దారన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు సాగుతుందని వెల్లడించారు.

## అత్యాధునిక వసతులతో వీఆర్ పాఠశాల



(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన ఈ కార్యక్రమం చాలా గొప్పదంటూ కితాబిచ్చారు. శిథిలావస్థలో ఉన్న వీఆర్ హై స్కూల్ రూప్ రేఖలు మారిపోయాయని ఎంపీ అన్నారు. 2000 మంది పేద పిల్లలకు కార్పొరేట్ విద్యా ఉచితంగా అందించాలని లక్ష్యం మంత్రి నారాయణలో కనబడుతుందన్నారు. స్కూల్ నిర్వహణను మంత్రి బాధ్యతగా తీసుకున్నారని.. ఈ మహా యజ్ఞంలో కూతురు శరణి భాగస్వామ్యం అవ్వడం గొప్ప విషయమన్నారు. మోడల్ స్కూల్‌గా మారబోతున్న వీఆర్‌సీని చూస్తుంటే సంతోషంగా ఉందంటూ ఎంపీ విపిఆర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మామిడాల మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## రెవెన్యూ భూములను అటవీ శాఖకు బదలాయించాలని రెవెన్యూ సదస్సు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని దేవరాజు సురాయపల్లి గ్రామం ప్రభుత్వ భూములను ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు బాధలాహిం చడంపై తహసిల్దార్ పీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అటవీ శాఖ నుంచి ప్రభుత్వం కొంత భూములు తీసుకోవడం జరిగిందని ఈ భూ బదలాయిం పులో భాగంగా ప్రభుత్వం వివిధ పనుల నిమిత్తం అటవీ శాఖ నుండి తీసుకున్న భూము లకు గాను, ఆ భూములకు ప్రత్యామ్నాయంగా భూములు ఇచ్చేందుకుగాను మండలంలోని చిన్నగంపల్లె, దేవరాజు సూరాయపల్లె, గ్రామాల పరిధిలో గల రెవెన్యూ భూములు పరిశీలిస్తున్నా మని తెలిపారు. ఈ గ్రామాల్లో ఉండే భూమి ఇచ్చేందుకు నిర్వహించిన గ్రామసభలో పలు వురు గ్రామస్తులు తమ వ్యతిరేకతను వ్యక్తపరిచారు. గ్రామంలో పొలం లేని వారు చాలామంది ఉన్నారని, పేదలకు పెంచాల్సిన ప్రభుత్వ భూములను ఫారెస్ట్ వారికి కేటాయించ డమేమిటి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ గ్రామ సభ లో గ్రామస్తులు నుంచి రెవెన్యూ సిబ్బందికి వ్యతిరేకత ఎదురైంది. ఈ గ్రామసభ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ముత్తుకూరు వెంకటసుబ్బయ్య తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు, ప్రజలు ఎదురు తిరగడం వల్ల మండల రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు, ఆర్ఐ, తాసిల్దారు కె.వి కృష్ణారెడ్డి దిక్కు తోచక వెనుతిరిగారు.

## ఆనం నాయకత్వంతో పెరుగుతున్న వైసీపీ క్యాడర్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 33, 34వ డివిజన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డి పాళెంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వ యకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నివాసం నందు 33, 34వ డివిజన్ నాయకులు, కార్యక ర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడు తూ.. రూరల్ నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి నాయ కుడుకి ప్రతీ కార్యకర్తకి వారికి తగ్గ పదవులు కచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే మన రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో, జిల్లాస్థాయిలో నియోజకవర్గ స్థాయి లో, డివిజన్ స్థాయిలోను అనుబంధ విభాగాల్లో ముఖ్య నాయకులు అందరికి పదవులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. జిల్లా కమిటీలో నగర కమిటీలో ప్రతి నాయకులుకి ప్రతి కార్య కర్తకి పదవులు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరితో నేను మీలో ఒక్కడిగా మీకు అందు బాటులో ఉంటూ నియోజకవర్గంలో పార్టీలో ఉండే ప్రతి నాయకులుని ప్రతి ఒక్కరినీ సమన్వ య పరిచి ఒకే కుటుంబానికి చెందిన విదంగా అందంరం కలిసి మెలసి నడుద్దాం అని పెద్ద చిన్న ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా ఉంటా ను అని నన్ను మీ స్నేహితుడుగా భావించండి మీ అందరికీ పదవులు వచ్చే ఏర్పాటు చేస్తామని, పార్టీ పరంగా మీ ప్రతి సమస్యని నా సమస్య గా భావించి మీకు అండదండుగా ఉంటానని తెలి యజేశారు. అనంతరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా అశోక్ కుమార్ (దాసు)ని నియమించారు. అదేవిధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 34వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా షేక్ ఇలియాజ్‌ని నియమించారు. అలాగే ప్రతి ఒక్క నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 37 డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు లావణ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ, ఎంప్లాయస్, పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు కనకట్ల మోహన్ రావు ముదిరాజ్, సాంస్కృతిక విభాగ అధ్యక్షురాలు శారద, క్రిస్టియన్స్ వింగ్ అధ్యక్షుడు దాసరి రాజేష్, వాణిజ్య విభాగ అధ్యక్షులు సతీష్, 27 డివిజన్ ఇన్‌చార్జ్ మస్తాన్‌రెడ్డి, 41 డివిజన్ నాయకులు శ్రీనివాసులు, 38 డివిజన్ నాయకులు అలీమ్, 26వ డివిజన్ నాయకులు పెంచలయ్య, 33వ డివిజన్ నాయకులు గృహలక్ష్మి, అబ్దుల్ గని, శ్రీనివాసులు, వివరం అశోక్, ధనవేలు 34వ డివిజన్ నాయకులు రఫీ, బి.రాజారత్నం, విజయ్, సందాని, శ్రీను, మహేశ్వరి, రత్నం 33, 34వ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషోరబాలికలు విద్య ప్రాధాన్యతను గుర్తించాలి : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిషోరబాలికలు విద్య ప్రాధాన్యతపట్ల తగిన అవగాహన పెంపొందించు కోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నబ్బీనగరంలో కిషోరవికాసం కారక్రమంలో భాగంగా సూపర్‌వైజర్ ఎన్.కేశవ నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆమె అతిధిగా పాల్గొన్నారు. తొలుత గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. విద్యతో అభివృద్ధి సాధ్యమని, విద్యతో ఉజ్వాలభవిష్యత్తు, గుర్తింపు, రాణింపు, ఉపాధి, ఉద్యోగం తదితరాలు లభిస్తాయని సునీలత పేర్కొన్నారు. బాలికలు చదువుకునేందుకు పాఠశాలలు,కాలేజిలు, వసతి గృహాలు ఉన్నాయన్నారు. ఇంటివద్దనే ఉంటూ విద్యాభ్యాసం చేయాలనుకునేవారికి ఓపెన్ స్కూల్స్, యూనివర్శిటీలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ, ఓపెన్ పి.జి కోర్శుల వరకు ఇంటివద్దనే ఉంటూ చదువుకునే అవకాశాలున్నాయని సిడిపివో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నారాయణమ్మ ప్రసంగించగా ఏఎన్ఎం, అంగన్‌వాడీకార్యకర్త, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎస్టీలకు పిల్లలకు ఆధార్ తప్పనిసరి

● **ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని గ్రామాలలో ఎస్టీలు సంబం ధించి పిల్లలు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా 26 నుంచి 31వ తేదీ వరకు ఆధార్ చేయించుకోవాలని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆధార్ సంబంధించి సచివాలయ సిబ్బంది ఎస్టీ పిల్లలు ఐదు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాలు వయస్సు పిల్లలను గుర్తించి సచి వాలయ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి ఎస్టీ పిల్లలను కచ్చితంగా ఆధార్ సెంటర్ తీసుకుపోయి ఆధార్ ప్రక్రియ వేయించాలని దీనిపైన సచివాల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. స్థానికంగా ఊర్లో ఉండేవాళ్ళు కాదు కాబట్టి సచివాలయ సిబ్బంది దగ్గరుండి ఆధార్ చేయించే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

## యోగాంధ్ర 2025 పోస్టర్ ఆవిష్కరించిన కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 21వ తేదీ నుంచి జూన్ నెల 21వ తేదీ వరకు నగరంలోని అన్ని ప్రధానపార్కులలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. సందర్భాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో డిప్యూటీ డైరెక్టర్ మాధురితో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 15 ప్రధాన పార్కులలో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు సాయంత్రం ఐదు నుంచి 6 గంటల వరకు యోగా గురువుల ఆధ్వర్యంలో ఉచిత యోగా శిబిరాలను నిర్వహించనున్నామని తెలిపారు. యోగ విద్య పట్ల ఆసక్తి ఉన్న ప్రజలందరూ తమ డివిజన్ పరిధిలోని పార్కులను సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో అర్హత కలిగిన మైనార్టీ యువతీ యువకులు, మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. అర్హత కలిగిన వారు తమ కుల ఆదాయ ధ్రువీకరణ పతరాలతో ఆయా గ్రామాల సచివాలయాల్లో, మీ సేవ కేంద్రంలో, దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేస్తున్నవారు సంబంధిత కాపీలను ఎంపీడీవో కార్యాలయానికి అందించాలని తెలిపారు.

## విద్యా మార్గదర్శకత్వంపై అవగాహన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు ఆధ్వర్యంలో శుక్రవారం ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శకత్వంపై కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీసీ సూపర్వైజర్ విజయలక్ష్మి, హాజరై మాట్లాడుతూ.. ఆడపిల్లలకు సామాజిక, ఆర్థికంగా, ఎదుగుదలకు, విద్య ప్రధానమైందని వివరించారు. అలాగే ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, కే.విజయలక్ష్మి, ఎం.సుశీలమ్మ, పి.సావిత్రి, పి.షాకిర బేగం, జి.ఇందిరా, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ భవనానికి నిర్మాణ అనుమతులను పరిశీలించండి

## - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతీ భవనానికి నిర్మాణ అనుమతులను పరిశీలించి, అనధికార, అక్రమ కట్టడాల వివరాలను నివేదించాలని కమిషనర్ వైఓ నందన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులకు నిర్దేశించిన దైనందిన కార్యక్రమాల తనిఖీలలో భాగంగా కమిషనర్ స్థానిక 18, 19, 20 డివిజన్లు రామలింగాపురం, ముత్యాల పాలెం, గోమతి నగర్, శ్రీహరి నగర్, అరవింద్ నగర్, ఇస్కాన్ సిటీ తదితర ప్రాంతాలలో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క వార్డు సచివాలయ కార్యదర్శి తమ పరిధిలోని ఇంటింటికి తిరిగి భవనాల నిర్మాణ అనుమతులు, అసెస్మెంట్ డిమాండ్, తాగునీటి కుళాయి కనెక్షన్ తదితర వివరాలను పరిశీలించాలని, వివరాలన్నిటిని సమగ్రంగా ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో భవనాలను కమిషనర్ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి, ప్రస్తుత నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం నుంచి తీసుకున్న నిర్మాణ అనుమతులతో పోల్చి చూశారు. నిర్మాణ కొలతలకు రెవెన్యూ విభాగం వారు అందించిన అసెస్మెంట్ డిమాండ్‌ను సరి చూసారు.

# మినీ మహానాడులో.. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర నెల్లూరులో జరుగుతున్న మినీ మహానాడు కార్యక్రమంలో అతిరథ మహారథులతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ మారకుండా నిన్న నేడు నిరంతరం పార్టీ కోసం కష్టపడుతూ, కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు మన్నవ రవిచంద్రఅని వారి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కావలి పట్టణంలో తను కరోనా కష్ట కాలంలో కావలి పట్టణ ప్రజలకు నలుమూలల కావలసిన నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ కావలి టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ ప్రస్తుత ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడుకి తోడుగా కలిసి కార్యకర్తలకి నిరంతరం తోడుగా ఉండి సహాయం చేసిన తను చేసిన మేలు మర్చిపోలేమంటూ పేద ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం. ఇటువంటి నాయకుని కూడా అధిష్టానం గుర్తించి, ఉన్నత పదవి ఇవ్వాలని తను చేసిన సేవలకు మంచి పదవి వస్తుందని ఆశాభ్యాము వ్యక్తం చేసిన మన్నవ అభిమానులు.

# భర్తీకి నోచుకోని పలు పోస్టులు

## లాగిన్ రాక అవస్థలు పడుతున్న ఉద్యోగులు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థలో ప్రక్షాళనలో భాగంగా పలు విభాగాల్లో బదిలీలు చేస్తున్నప్పటికీ కొన్ని విభాగాల్లో ఆ పోస్టులలో సిబ్బందిని భర్తీ చేయకపోవడం విశేషం. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పబ్లిక్ హెల్త్, వార్డ్ సచివాలయం విభాగంలో సిబ్బంది కొరత ఉంది. ఇక్కడున్న సిబ్బందిని బదిలీ చేసిన అధికారులు వారి స్థానంలో ఎవర్ని నియమించకపోవడం విశేషం. అదేవిధంగా అధికారులను బదిలీ చేస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు వారికి సంబంధించిన లాగిన్లను వారికి ఇవ్వకపోవడంతో సకాలంలో పనులు కాక ప్రజలు వారి చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. బదిలీ చేసిన అధికారులు ఖాళీలపై పరిశీలించకపోవడం సంబంధిత ఉద్యోగులకు లాగిన్లు కేటాయించారా, లేదా పరిశీలించకపోవడంతో నగరపాలక సంస్థలో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. పబ్లిక్ హెల్త్ విభాగంలో సూపరింటెండెంట్ ని బదిలీ చేసినప్పటికీ ఆ స్థానంలో బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ కు ఇప్పటికీ లాగిన్ ఇవ్వకపోవడం విశేషం. దీంతో పబ్లిక్ హెల్త్ విభాగంలో పలు పనులు పై వచ్చిన ప్రజలు పడే అవస్థలు వర్ణాతీతం. నగరపాలక సంస్థలో సకాలంలో పనులు జరగకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా నగరపాలక సంస్థ కమిషనర్ బదిలీలు చేసిన అధికారుల స్థానంలో కొత్తవారిని నియమించి వారికి సకాలంలో లాగిన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అగ్నిప్రమాద బాధితునికి రెడ్‌క్రాస్ సాయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కొండాపురం రామానుజపురం గ్రామానికి చెందిన బండ్లమూడి మధుబాబు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై సర్వం కోల్పోవడంతో, కావలి రెడ్‌క్రాస్‌ను సంప్రదించగా, అతనికి తక్షణ సహాయం అందజేశారు. అతనికి వంటపాత్రల కిట్, దుస్తుల కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు నల్లిపోగు ప్రణీత్, కార్యదర్శి బీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.



# స్త్రీ నిధి లోన్స్ మంజూరు, రికవరీపై సమావేశం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని సమైక్య వెలుగు కార్యాలయంలో వివో ఏఎస్ రివ్యూ మీటింగ్‌కి 'స్త్రీనిది' ఏజీఎం కామాక్షయ్య విచ్చేసి మండలంలో స్త్రీనిధి లోన్స్ మంజూరు, రికవరీ గురించి తెలుసుకుని, ఈ ఫైనాన్సియల్ ఇయర్‌లో ఎల్‌హెచ్ టార్గెట్‌ను ప్రతి వివోఏలకు చెప్పడం జరిగింది. అలాగే రికవరీ 100శాతం ఉండేలా చూడాలని ఏజీఎం కామాక్షయ్య తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపిఎం చంద్రశేఖర్, సీసీఎస్‌లు, వీఓఏఎస్, స్త్రీనిధి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది ఆర్ఐలకు డివిజన్‌లు కేటాయింపు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని పదిమంది రెవిన్ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ వైఓ నందన్ శుక్రవారం డివిజన్‌లో కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నగరపాలక సంస్థలో రెవెన్యూ విభాగంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లను కొంతమందిని నియమించిన విషయం తెలిసిందే. పాత కొత్త వారితో కలిపి మొత్తం పదిమంది రెవిన్యూ ఇన్స్పెక్టర్లకు డివిజన్లో కేటాయించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లు వంశీనాథ్ రెడ్డి, లోకనాథం, కార్తీక్ రెడ్డి, సిహెచ్ రవి, వై.శ్రీనివాసులు, పరుచూరి శీనయ్య, శరత్ బాబు, కిరణ్, వరప్రసాద్, శ్రావణ్ కుమార్‌లకు డివిజన్‌లో కేటాయిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అమరజీవికి భారతరత్న పురస్కారాన్ని అందజేయాలి

## సామాజికవేత్త ఎం.మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అలుపెరగని సంఘ సేవకుడు ఆదర్శ గాంధేయ వాది అమరజీవి పొట్టి శ్రీరాములుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో పురస్కారాన్ని అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎం.మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ప్రజాస్వామీకు బదులు అమరజీవి ఆశయాలను ఆచరించి కొనసాగించాలని కోరినారు అమరజీవి పొట్టి శ్రీరాములు ఈ దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి జైలు జీవితం అనుభవించారు. జీవితాంతం సమాజం ఉండే రుగ్మతలపై పోరాడినారు వారు ఆంధ్రుల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన తరువాత కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి భారతదేశంలో భాషా ప్రయత్నం ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. అమరజీవి త్యాగం ద్వారా మనకు సిద్ధించిన తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేసి ఆయన చేసిన త్యాగానికి మనందరం కూడా వారి సిద్ధాంతాలను ప్రజల్లో చైత్యాన్ని తీసుకురావాలని కోరుతున్నామన్నారు.

# వైభవంగా సీతారాముల ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పప్పుల వారి పల్లి గ్రామంలో సీతారాముల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహించారు. దేవా దేవర్లను కళ్యాణ వేదికపై ఆసీను చేసి కల్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు అనంతరం వసంతోత్సవం పారువేట కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కార్యకర్తలు అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని ఆర్లపడియ గ్రామంలో సీతారాముల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం స్వామి వాళ్ళ కళ్యాణ్ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివార్లను ప్రత్యేక పూలతో అలంకరించి కళ్యాణ వేదికపై ప్రతిష్టించి శాస్త్రృత్తంగా కళ్యాణ తంతును నిర్వహించారు. భక్తులు కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించారు.

# ప్రసన్న కుమార్ రెడ్డిని ఫోన్లో పరామర్శించిన వైయస్ జగన్

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గురువారం ఉదయం (ఈఎన్ఈఎల్)లో డాక్టర్ సామ్రాట్ ప్రసన్న కుమార్ రెడ్డి చేతికి శస్త్ర చికిత్స చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రసన్న మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డిని ఫోన్ చేసి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు.

# వివాదాస్పద భూమి పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గన్నేపల్లి రెవెన్యూ జెట్టివారిపల్లి గ్రామంలో 41/2లో 4.14 ఎకరాల వివాదాస్పద భూమిని జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆత్మకూరు ఆర్టీవో పావని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె భూమికి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. అలాగే ఇరువర్గాలతో మాట్లాడడంతో పాటు గ్రామస్తులను విచారించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభద్ర. రీసర్వే డిప్యూటీ తహసీల్దారు జహీర్, వీఆర్వో అంజాద్, సర్వేయరు రవీంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కరోనా కలకలం..

## ప్రజలు అపోహలకు ఆందోళన చెందొద్దు

## ప్రభుత్వ హెూమియో వైద్యులు కరుణాకర్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మళ్లీ కరోణా కలకలం.. ప్రజలందరు వదంతులు నమ్మకుండా.. అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ సూచనలు చేశారు. అక్కడక్కడ కరోణా వచ్చినట్లుగా వదంతులు వినిపిస్తున్నాయి. ప్రజలు మళ్లీ భయాందోళనలకు గురి అవుతున్న వేళ అంత భయపడాల్సిన అవసరము లేదన్నారు. కరోన కూడ జలుబు జ్వరము లాంటిదె దానిలో జలుబు, జ్వరం, వళ్లునోప్పులు, రుచి వాసన తెలియకపోవడం, ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సరైన చికిత్స, మంచి ఆహరం తీసుకుంటు వారం పాటు విశ్రాంతిగా ఉంటే సరిపోతుంది. అనవసరభయాలకు గురై, ఆందోళన, అపొహలతో నిర్లక్ష్యంగా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని సూచించారు. కరోన విషయంలో ప్రభుత్వం చాల అప్రమత్తంగా ఉంది కనుక అనుమానితులకు పరీక్షలు చేసి నిర్ధారించే వరకు ఏవరు వదంతులను నమ్మొద్దు. కాకుంటే జాగ్రత్తలు పాటించండి అందరు విధిగా మాస్కులు దరించాలి.. ముఖ్యంగా జలుబు, జ్వరం, దగ్గు ఉన్నవాళ్లు, దూరపు ప్రయాణాల నుండి వచ్చిన వాళ్లకు దూరం పాటించాలి. మంచి ఆహారం, యోగ వ్యాయమం వంటివాటిని చెయ్యాలి. గతంలో వచ్చినపుడు ప్రభుత్వ ఆదేశానుసారం హెూమియోపతి మందు ఆర్స్ ఆల్బ్‌ని పంచి పెట్టారు. కాబట్టి ఆ మందును మళ్లి ఓక్కసారి వెసుకున్నా ప్రివెంటివ్‌గా పని చెయ్యును వచ్చిన తరువాత కూడా కరోన లక్షణాలను, దాని కాంప్లికెషన్స్‌ని తగ్గించె ఏన్నోమంచి మందులు హెూమియోలో ఉన్నాయి భయపడాల్సిన అవసరం లేదన్నారు. జలుబు, జ్వరాలు, దగ్గు వేగవంతంగా తగ్గించె మందులు హెూమియోలో ఉన్నాయి. అలాంటి మంచి మందులను ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలు ద్వార ప్రజలకు అందుబాట్లో ఉంచింది. కనుక అందరు ప్రభుత్వ సేవలను వినియోగించు కోవాలని కరుణాకర్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కరోనాకు సంభందించి సమాచారన్ని మీకు అందిస్తు అందరిని కరోనా బారినుండి కాపాడే బాధ్యత తీసుకుంటామని సూచించారు. కాకుంటే అందరు అపొహలు నమ్మకుండా ప్రభుత్వం వారు ఇచ్చె సూచనలను విధిగా పాటించాలి సామాజిక దూరం పాటిస్తు, మాస్కులను దరిస్తు, మంచి ఆహారం తీసుకుంటే, వ్యాయా మం, యోగ వంటివి చెస్తే సరిపోతుంది. జాగ్రత్తలు పాటిద్దాం.. కరోనాని తరిమి కోడదామని సూచించారు. ప్రభుత్వ హెూమియో వైద్యులు కరుణాకర్ తెలియజేశారు.

# పాపిరెడ్డిపాళెంలో ఘనంగా హనుమాన్ జయంతి

## వైభవంగా సాగిన హనుమాన్ జయంతి శోభాయాత్ర

### జై శ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించిన పాపిరెడ్డిపాళెం గ్రామం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాళెం గ్రామంలో హనుమజ్జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆల్తూరు గిరీష్‌రెడ్డి, ఆల్తూరు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేకంగా గ్రామంలోని ప్రతి దేవాలయాన్ని పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆల్తూరు సోదరులు మాట్లాడుతూ.. శ్రీ హనుమంతుల వారు భక్తి, బలం, ధైర్య సాహసాలకు ప్రతీక అన్నారు. ప్రతి ఏటా హనుమజ్జయంతి ఉత్సవాలను పాపిరెడ్డిపాలెం గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. దేవుడిపై ఉన్న నమ్మకమే తమను ఈ స్థాయికి తీసుకొని వచ్చిందని ముఖ్యంగా హనుమజ్జయంతి నాడు ఎన్ని పనులున్నా దేవుని సన్నిధిలో గడపడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గ్రామంలోని భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శ్రీరాముల వారి సేవలో ఆంజనేయ స్వామి చూపిన అంకితభావం, విశ్వాసం నిజమైన భక్తికి కొలమానాలన్నారు. మనం ఏ మార్గంలో నడిచినా, అది ధర్మమార్గం కావాలన్నారు. అనంతరం ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మొత్తం దేవుడిని ఊరేగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్తూరు వారి కుటుంబ సభ్యులు తిరువళ్లూరు ఈశ్వరయ్య, కదురు వెంకటసుబ్బయ్య, విరువూరు జనార్ధన్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 2 నుండి నవోదయ శిక్షణా తరగతులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నవోదయ, సైనిక స్కూలు శిక్షణా తరగతులు జూన్ నెల రెండవ తేదీ నుండి ప్రారంభమవుతాయని అకాడమీ డైరెక్టర్ సురేందర్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొట్టమొదటిగా ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షకు శిక్షణ మొదలు పెట్టామని తరువాత నవోదయ మొదటి బ్యాచ్ తీసుకున్నామన్నారు. నవోదయ మొదటి ప్రయత్నంలోనే వింజమూరు విద్యారంగ చరిత్రలోనే ఆరుగురు విద్యార్థులు విజయం సాధించి నవోదయ విద్యాలయంలో సీట్లు పొందారున్నారు. జిల్లాలోనే ఇదొక గొప్ప విజయమని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులను దేశభక్తి వైపు మరలచేందుకు సైనిక స్కూల్లో ప్రవేశం కల్పించేందుకై సైనిక శిక్షణ కూడా ప్రస్తుత సంవత్సరం ప్రారంభించామన్నారు. ఇక్కడ ఆ పాఠశాలల్లో ప్రవేశం కోసమై తగిన విధంగా శిక్షణ ఇచ్చి విజయవంతంగా సీట్లు పొందే విధంగా చేస్తామన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం భవిష్యత్తులో విద్యార్థులు ఏ కోర్సులు చదవాలో తెలియనటువంటి పరిస్థితులు ఉన్నాయి కనుక వారికి ఇలాంటి కోచింగ్లు పరిచయం చేసి వారి జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీ లక్ష్యమన్నారు కనుక ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ బిడ్డలకు బంగారు బాట వేయాలని ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి కనుక తల్లిదండ్రుల ఆలోచించాలన్నారు.

# నారాయణలో సీవో స్కూల్ తరగతులను ప్రారంభం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థలు మరో వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు నగరంలోని హరినాధపురం బ్రాంచ్‌లో 9 తరగతి నుండి 12వ తరగతి వరకు సీఓ స్కూల్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థల్లో చదివే ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. హరినాధపురంలోని నారాయణ కళాశాలలో నేడు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో జరిగే నీట్ ఐఐటి వంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి చెప్పేందుకు ఈ తరగతులు దోహదపడతాయన్నారు. విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నామని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డీన్లు, ప్రిన్సిపాల్స్, ఏజీఎంలు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## కాగులపాడు సమీపంలో

# రోడ్డు ప్రమాదం

### రెండు బైకులు డీ ఏడుగురికి గాయాలు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు సమీపంలో ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు ఢీకొని7మందికి గాయాలయ్యాయి. ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలకుతీవ్ర గాయాలు కాగా వారి ముగ్గురుచిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. మరో బైక్ పై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, ఇదే ప్రమాదంలో ఓ వృద్ధురాలికి గాయాలు కావడంతో వారి ఇద్దరినీ బుచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో బుచ్చిరెడ్డిపాలెంకి చెందిన ఒకే కుటుంబానికి గాయాలయ్యాయి. తమ్మిరెడ్డి శ్రీనివాసులు, సురేఖ, చిన్నారులు బిందుప్రియ (10), భావన (10), భరత్ (8) వారిగా గుర్తింపు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి

## అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలం : కమిషనర్ డి.బాలకృష్ణ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి నగర పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలమని, కావున టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ బాలకృష్ణ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూశాఖ సమీక్షా సమావేశాన్ని కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అదనంగా సర్వే టీమ్ లను నియామకం చేపట్టామని తెలిపారు.

అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నుల సవరణల సర్వేను పూర్తి చేయాలని, రెవెన్యూ వసూళ్లను గత ఆర్థిక సంవత్సరం కన్నా అదనంగా 20 శాతం డిమాండ్ పెంచాలని సూచించారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన సర్వే రివిజన్ లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సర్వే రివిజన్ వంద శాతం పూర్తయ్యేందుకు వీలుగాఅడ్మిన్ కార్యదర్శులకు సచివాలయాల వారీగాటార్గెట్ నిర్ణయం చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు. రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు, విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సంస్థ, రెవెన్యూ అధికారులు వార్డు సచివాలయ అడ్మిన్, కార్యదర్శులు మేనేజర్ పాల్గొన్నారు.

# మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించండి

## సీపీఐ న్యూడెమోక్రసీ డీపీ పోలయ్య జిల్లా కార్యదర్శి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని అఖిల భారత రైతుకుల సంఘం కార్యాలయంలో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తదుపరి పోలయ్య మాట్లాడుతూ.. సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్‌తో సహా 27 మందిని బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని ఖండిస్తూ శుక్రవారం సైదాపురంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఆ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యా కాండను కొనసాగిస్తుంది. 21న చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మాడ్లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్‌తోపాటు 27 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదేపదే కోరింది. ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలనీ మేధావులు ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయినా కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పైగా మధ్యభారతంలో నరమేధాన్ని తీవ్రతరం చేసింది. రోజు ఈ దేశ పౌరులను మావోయిస్టుల పేరుతో హత్య చేస్తూ పోతుంది. అడవుల నుండి మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలను ఖాళీ చేయించి అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేసి పారామిలిటరీ బలగాలను వెనుకకు రప్పించాలనీ ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలనీ, ఈరోజు బూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.రమేష్, ఎఐకెఎం, ఎస్ నాయకులు పందిటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెండు సచివాలయాలు ఒకే క్లస్టర్ కిందకే.. : తహశీల్దార్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 4 - 17/05/2025 విలేజ్ వార్డ్ సెక్రటేరియట్లను, నేషనల్లైజేషన్ క్రింద కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగిందని ఇందుకూరుపేట మండల తహశీల్దార్ కృష్ణప్రసాద్ తెలియజేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఇందుకూరుపేట మండలంలోని 18 సచివాలయాలను 9 క్లస్టర్‌గా ప్రతి రెండు సచివాలయలను ఒక క్లస్టర్ కింద తీసుకు రావడం జరిగిందని, మైపాడు-1, మైపాడు-2, గంగపట్నం-1, గంగపట్నం-2, సోమరాజుపల్లి, కొత్తూరు, ఇందుకూరుపేట బిట్1, ఇందుకూరుపేట 2, లేబూరు బిట్టు-2, డేవిస్ పేట, పల్లిపాడు, లేబూరు బిట్-1 ముదివర్తి పాలెం, కుర్తిపాలెం క్లస్టర్లుగా చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు వారు అందించే సేవలు ఇంక మీదట ప్రతి రెండు సచివాలయాలకు కలిపి సచివాలయం సేవలందించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఈ మార్పులు చెందిన సేవలు త్వరలోనే ప్రారంభమగును అదేవిధంగా మిగిలిన సచివాలయం సిబ్బంది ప్రభుత్వం ప్రజలకు సేవనందించేందుకు వినియోగించుకోబడును, కావున ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఇందుకూరుపేట మండలం తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

# ఆత్మకూరులో తెలుగుదేశం నూతన అధ్యక్షుల ఎంపిక








**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలకు నూతనంగా తెలుగుదేశం అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. ఈమేరకు అధికారిక ప్రకటన వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో వారంతా ఎన్నికయ్యారు. ఆత్మకూరు మున్సిపల్ తెలుగుదేశం అధ్యక్షుడుగా తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల టీడీపీ అధ్యక్షుడుగా సుంకర పెంచలచౌదరి, అనంతసాగరం మండల టీడీపీ అధ్యక్షుడుగా మెటుకూరు కృష్ణారెడ్డి, సంగం మండల టీడీపీ అధ్యక్షుడుగా బాణా శ్రీనివాసులురెడ్డి, మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షుడుగా శాఖమూరు నారాయణనాయుడు, ఏఎస్‌పేట మండల టీడీపీ అధ్యక్షుడుగా అబ్బూరు రమేష్‌నాయుడు, చేజర్ల మండల టీడీపీ అధ్యక్షుడుగా షేక్ సిరాజుద్దీన్‌లను ఎంపికచేశారు. వారంతా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజాసంఘాల వారు అభినందించారు.

## పార్టీకి క్రమశిక్షణగా పనిచేస్తా : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడుగా ఎన్నికైన తాను క్రమశిక్షణతో పార్టీలో తన బాధ్యతలు నిర్వహిస్తానని అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. తనను ఎన్నుకునేందుకు ఆశీస్సులందజేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలని, ఆయన ఆదేశాలమేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. తనకు అప్పగించిన విధులను అంకితభావంతో నిర్వహిస్తానని, పార్టీలో అందరి సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తానని, తాను అధ్యక్షుడుగా ఎన్నికయ్యేందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలని చంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు అభివృద్ధిని పరుగులు తీయిస్తున్న పరిస్థితిని ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళతానని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

## మర్రిపాడు టీడీపీ కన్వీనర్‌గా శాఖమూరి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల టీడీపీ కన్వీనర్‌గా మర్రిపాడు గ్రామానికి చెందిన శాఖమూరి నారాయణను అధిష్టానం నిర్ణయించినట్లు శుక్రవారం విశ్వసనీయంగా సమాచారం అందింది. ఇప్పటివరకు మండల కన్వీనర్‌గా కొనసాగుతున్న అరికట్ల జనార్ధన్ నాయుడును ఆత్మకూరు మార్కెటింగ్ యాడ్ చైర్మన్‌గా ప్రకటించిన తరుణంలో ఆ కన్వీనర్ బాధ్యతలు శాఖమూరికి అప్పగించినట్లు తెలిసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి గుర్తించి శాఖమూరికి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఈ కన్వీనర్ బాధ్యతలు ప్రారంభంలో కుంటనీళ్లపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, పుట్టం కుటుంబం నుంచి ఒకరు, డీసీపల్లి, ఖాన్ సాహెబ్ పేట నుంచి మరొక ఇద్దరూ ఆశించినప్పటికీ వరించకపోగా ఆనం వెంట ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన శాఖమూరికి కన్వీనర్ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సముచిత ఆలోచన చేసి శాఖమూరిని మండల టీడీపీ కన్వీనర్‌గా ఎంపిక చేయడం పట్ల మండలంలోని టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఆనం పాలనలో రెండోసారి మండల కన్వీనర్ బాధ్యతలు చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## తుమ్మల ఎంపికపట్ల ఆత్మకూరులో సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడుగా తుమ్మల చంద్రారెడ్డి ఎంపికకావడంపట్ల ఆపార్టీ శ్రేణులు శుక్రవారం పట్టణంలో బాణాసంచా కాల్చి స్వీట్లుపంచిపెట్టి సంబరాలను జరుపుకున్నారు. ఆయన అభిమానులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పలువురు స్థానిక బిఎస్‌ఆర్‌సెంటర్‌లో పెద్దఎత్తున బాణాసంచాకాల్చి తమ సంతోషాన్ని వెల్లడించారు. పలువురు నాయకులు, అభిమానులు చంద్రారెడ్డిని శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. ఆయన గతంలో పార్టీ అధ్యక్షుడుగా, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా వ్యవహరించారు. మున్సిపాలిటీలోని అన్నివార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు ఆయన మళ్ళీ ఎంపికకావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు.

## నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తా : సుంకర



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలని ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడుగా ఎన్నికైన సుంకర పెంచలచౌదరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం తనను ఆత్మకూరు రూరల్ మండలం కన్వీనర్‌గా నియమించడం సంతోషం, గర్వకారణమన్నారు. తనపై నమ్మకాన్ని ఉంచిన పార్టీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీ బలోపేతానికి నిజాయితీగా, నిబద్ధతతో పనిచేయడమే తన ధ్యేయమని చౌదరి పేర్కొన్నారు. సహకరించిన రూరల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అభిమానులకు కృతజ్ఞతలని సుంకర పెంచల చౌదరి పేర్కొన్నారు.

# ఇష్టా రాజ్యంగా బెల్ట్‌షాప్

- వైన్ షాపులు పక్కనే బెల్ట్ షాపులు
- తూతూ మంత్రపు తనిఖీలు
- అధికారుల నిర్లక్ష్యంతో వైన్‌షాప్ పక్కనే బెల్ట్‌షాప్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎన్నో గ్రామాల్లో బెల్ట్ షాపులు ప్రభుత్వ నిబంధనలు పటాపంచలు చేస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల మొదలు అర్ధరాత్రి ఒంటిగంట అయినా మందు లభిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘున

ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్‌షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే ఓపెన్ కావాలి. అయితే బెల్ట్ షాపుల్లో మాత్రం హెచ్చరికలకు చోటే లేదు. కొంతమంది కిరాణా దుకాణాల పేరుతో బోర్డు పెట్టుకుని లోపల మద్యం దుకాణం నడిపిస్తున్నారు. 'ఏటీఎం దాకా నడుచుకుంటూ వెళ్లినట్టు.. తలుపు తట్టి సీసా పట్టుకొచ్చేస్తున్నారు' అని కొందరు తమ వేదన బయటపెట్టారు. వైన్‌షాపు యజమానులు సిండికేట్‌గా ఏర్పడి, ప్రాంతాల వారీగా బెల్ట్‌లను పంచేసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ వేసేవారికి ఒక్కో బ్రాండుపై రూ.10 అదనంగా, అదే సీసా బెల్ట్‌షాపుల్లో రూ.30 ఎక్కువకు అమ్ముతున్నారు. ఫలితంగా మందుబాబుల జేబులు నుండి అదనంగా 30రూపాయలు వసూలు చేస్తున్నారు. పగలంతా కష్టపడి 300 రూపాయలు సంపాదిస్తే.. అందులో క్వాటర్ 120 రూపాయలు అనుకుంటే బెల్టులో మాత్రం అదే క్వాటర్‌కు



అదనంగా రూ.30 వసూలు చేస్తున్నారు. తద్వారా ఇళ్లలో కుటుంబ కలహాలు కోలాహలం. మారుతున్నాయని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.

## అధికారులు మౌనమే ఆయుధం?

'అన్ని గ్రామాల్లో లక్షల్లో లావాదేవీలు జరుగుతున్నాయి. ఎక్సైజ్, పోలీస్ అధికారులు కళ్లారా చూస్తుంటే స్పందన ఎందుకు లేదు?' అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. మండలంలో కుటుంబ సంస్కృతికి మద్యం చిచ్చుపెడుతోందని, యావత్ యువత మారాలంటే చట్టలు కఠినంగా అమలు చేయాల్సిందేనని గ్రామస్థులు గళమెత్తారు. బెల్ట్‌షాపులు మూసి వేయిస్తే, కనీసం కొన్ని కుటుంబాలు నిలదొక్కుకుంటాయి గ్రామస్తుల ఆక్రందన చెందుతున్నారు. వైన్ షాపులు పక్కన పెద్ద స్థాయిలో విక్రయాలు జరుగుతున్నాయి. పర్మిట్ రూముకు అనుమతులు లేకుండానే బహిరంగంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ కూడా అధికారుల కణసనలోనే ఈమద్యం దొంగ సాగుతుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్సైజ్ సీఐ వివరణ

ఎక్సైజ్ సీఐని వివరణ అడగగా బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం అన్నదికారంగా నిర్వహిస్తున్న రెండు బెల్ట్ షాపులపై దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెల్టు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎక్సైజ్ సీఐ తెలిపారు. అయితే ఓ పక్క తనిఖీలు జరుగుతున్నప్పటికీ దర్జాగా వైన్ షాపుల పక్కనే పరిమిట్ రూమ్ అనుమతులు లేకుండానే అదనంగా రూమ్ లో బెల్ట్ మద్యం అమ్మడం గమనార్హం ఇంత జరుగుతున్నా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి పోతున్నారని విమర్శించుకుంటున్నారు. అధికారులు స్పందిస్తేనే.. బెల్ట్‌లకు బ్రేక్ పడనుంది. లేకపోతే గ్రామాల్లో మద్యం ఏరులుగా పారడమే!




# అనుమతుల ప్రకారమే భవన నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షించండి

## కమిషనర్ వై.ఓ. నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల మేరకు మాత్రమే నగరవ వ్యాప్తంగా భవనాల నిర్మాణాలు జరిగేలా ప్రతి ఒక్క వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్లలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరిచి, దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్లానింగ్ కార్యదర్శులు తమ లాగిన్లలో ఉన్న అప్లికేషన్లను 24గంటల్లో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలకు కూడా నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఔట్లను నిర్మాణ స్థాయిలోనే గుర్తించి, అనుమతులు లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, చార్జిషీట్లు దాఖలు చేయాలని కమిషనర్ సూచించారు. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షించాలని, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. షాపులు దుకాణాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు



పన్నులు విధించాలని కమిషనర్ ఆదేశించారు. నగరంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించని సందర్భంలో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం వారు మంజూరు చేసిన అనుమతులను నిర్మాణ ప్రదేశంలో కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన డ్రైన్ కాలువలపై ఎలాంటి ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అటువంటి నిర్మాణాలు అడ్డంకిగా మారకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, సూపరింటెండెంట్ మునిరత్నం, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కార్యదర్శులు ప్రజల సమస్యలు తెలుసుకోవాలి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం స్థానిక 15వ డివిజనులో పర్యటించారు. వార్డు సచివాలయంలో పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరీక్షించారు. వార్డులోని అన్ని బ్లాక్ స్పాట్స్ జీవీపీ పాయింట్స్‌ను పరిశీలించారు, మొత్తం ఆరు బ్లాక్ స్పాట్ లో రెండు గ్రీన్స్ పార్ట్స్‌గా మార్చగా మిగిలిన నాలుగు కూడా గ్రీన్ స్పాట్స్‌గా మార్చేందుకు ప్రణాళికను సూచించారు. వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్మికుల కాలువ పూడికతీతను పరిశీలించారు. పూడికతీత కార్యక్రమం చేపట్టి ఒక వారం కాగా ఇంకొక వారంలో వార్డు మొత్తంలో కాలువల పూడికతీత చేయించాలని సూచించారు. ప్రతిరోజు వార్డులోని సెక్రటరీలు వార్డు మొత్తం తిరిగి అక్కడ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా సూచనలు ఇచ్చారు.

# వైశాఖ బహుళ ఏకాదశి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ నందు వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వైశాఖ బహుళ ఏకాదశి సందర్భంగా శుక్రవారం రోజున దేవస్థానంలో జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవ దర్శనాన్ని భక్తులు తిలకించారు. ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# శ్రీ చాముండీశ్వరి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ చాముండీశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు గురించి ఇందుకూరుపేట మండల తహశీల్దార్ కృష్ణప్రసాద్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి అన్ని శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, దేవస్థానం ఈవో పాల్గొన్నారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. అమ్మవారి హుండీల ద్వారా రెండు నెలలకు రూ.402041రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.